క్లుప్తంగా

చంద్రశేఖరరెడ్డికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

పర్చూరు: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి మద్దతుగా నిలిచి అఖండ విజయానికి కారకులైన ఉపాధ్యాయులందరికీ బాపట్ల జిల్లా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జా సురేష్, దండమూడి శాంతారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాణ స్వీకారం కాకముందే ఉపాధ్యాయ సమస్యలపై సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసి చైల్డ్ కేర్ లీవ్‌ను 180 రోజులను మొత్తం సర్వీస్ కాలంలో వాడుకునే విధంగా, ప్రైవేటు పాఠశాలల గుర్తింపును మూడేళ్ల నుంచి ఎనిమిదేళ్ల వరకు పెంచటం వంటివి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు.

కబడ్డీ మ్యాట్ బహూకరణ

చినగంజాం: గ్రామీణ ప్రాంతాల్లోని కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల భ్రమర టౌన్‌షిప్ రూ.3 లక్షల విలువైన కబడ్డీ మ్యాట్‌ను బహూకరించినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి సాయంత్రం 4 గంటలకు చినగంజాం మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించే కార్యక్రమంలో మ్యాట్‌ను దాతలు అందజేస్తారని అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టౌన్‌షిప్ ఎండీ గల్లా రామచంద్రరావు హాజరు కానున్నట్లు తెలిపారు.

కారు బైకు ఢీ, ఇరువురికి గాయాలు

మేదరమెట్ల: కారు, మోటార్ బైకును ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలలైన ఘటన మంగళవారం రాత్రి మేదరమెట్ల పైలాన్ వద్ద జరిగింది. అందిన సమాచారం మేరకు నెల్లూరుకు చెందిన కారు హైద్రాబాద్ నుంచి నెల్లూరు వెళ్తోంది. కొరిశపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోటారు బైకుపై మేదరమెట్లకు వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లే క్రమంలో పైలాన్ వద్దకు రాగానే రెండు వాహనాలు ఢీ కొన్నాయి. దీంతో బైకుపై ఉన్న ఇరువురికి గాయాలు కాగా స్థానికులు క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలను సేకరిస్తున్నారు.

గురుకుల విద్యతో ఉన్నత స్థానం

అద్దంకి: గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించడానికి అవకాశం ఉందని సీనియర్ సివిల్ జడ్జి బీ బాబూ నాయక్ అన్నారు. పట్టణంలోని గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు అధ్యక్షతన మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థులకు తెలిపారు. హాస్టల్‌లో మంచి ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, వార్డెన్ జే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తులు

అద్దంకి రూరల్: ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అద్దంకి మున్సిపల్ కమిషనర్ టి రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుద్ధ్య మహిళా కార్మికుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్నతరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్‌ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తనుంచి కళాకృతుల తయారీ, తడిచెత్త వినియోగం వంటి విభాగాల్లో కృషి చేసిన, చేస్తున్న మహిళలు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గలవారు మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఎంపికైన వారికి జూన్ 5న నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో అవార్డులు అందజేస్తారని తెలిపారు.

జగనన్న గోరుముద్దలో మరో మైలురాయి



కొనిదెనలో గ్లాసులు అందజేస్తున్న సర్పంచ్, రైతులు

- రాగిజావలో మంచి పోషకాలు
- విద్యార్థులకు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



విద్యార్థినులకు రాగిజావ అందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



పర్చూరులో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీదేవి

చీరాల/చీరాల అర్బన్: విద్యార్థుల ఆరోగ్యం కోసం ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందించి రక్తహీనత, పౌష్టిహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం రాగిజావ అందిస్తోందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం చీరాల మండలంలోని ఎంఎస్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావను ఆయన అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని మీనా పాఠశాలలోని విద్యార్థులకు 100 స్టీలు గ్లాసులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎంఈఓ డి.నాగేశ్వరరావు, నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు, అడ్డగడ్డ మల్లిఖార్జునరావు, కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ దేవరాజు, రావి రమణారావు, నాయకులు పాల్గొన్నారు.

☛ చీరాల పట్టణంలోని ఎస్ఆర్‌పీఎం హైస్కూల్, ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన రాగి జావ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.ఐసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బాలకృష్ణ, మామిడాల రాములు, మల్లెల లలిత పాల్గొన్నారు. అలానే చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలోని 600 మంది విద్యార్థినులకు రాగి జావను పంపిణీ చేశారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ ఆకురాతి పద్మినిదేవి పాల్గొని విద్యార్థినులకు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ జి.శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుండూరి వాసు, హెచ్‌ఎం నాగవర్ధిని, క్లబ్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కారంచేడు/యద్దనపూడి/మార్టూరు/పర్చూరు/చినగంజాం: జగనన్న గోరుముద్దలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మెనూలో మరో ఆహార పదార్థాన్ని చేర్చింది. వారంలో మూడు రోజులు ఉదయం పూట రాగిజావ అందిస్తున్నట్లు పర్చూరు ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ఎంఈవో నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు వారానికి మూడు రోజులు బెల్లంతో కూడిన రాగిజావను అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొల్లా సుభాష్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాలేషా, ఎంపీటీసీ జె.ఉదయకుమారి, కాంప్లెక్స్ చైర్మన్ ఈదర రాజశేఖర్, ఉపసర్పంచ్ గాదె సురేష్, నాయకులు కోట శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ షేక్ బాజీ, హెచ్‌ఎం బొజ్జా సురేష్, కె.రవీంద్రబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చెరుకూరు జెడ్పీ హైస్కూల్ రాగిజావ పంపిణీ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, సర్పంచ్ పేరం సుబ్బారావు, కమిటీ చైర్మన్ కాలేషా మాస్టరు పాల్గొన్నారు.

☛ కారంచేడు రాష్ట్ర ప్రభుత్వ పేద ప్రజల పట్ల చూపుతున్న అభిమానం, ప్రేమలకు తార్కాణమే ఈ జగనన్న గోరుముద్ద కార్యక్రమం అని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. కారంచేడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రాగి మాల్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ జెస్సీరాణి, హెచ్‌ఎం సాబీరున్నీసా, జగదీశ్వరి, జీ శ్రీనివాసరావు, వెకటేశ్వర్లు, ఉషారాణి, తారాజ్యోతి, దేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని స్వర్ణ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోటాని మధుసూదనరావు, హెచ్‌ఎం కే హనోరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

☛ జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను మెనూలో ప్రవేశపెట్టినట్లు యద్దనపూడి ఎంపీపీ పులగం రజనీ అన్నారు. మండలంలోని యద్దనపూడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ వల్లేరు రేణుకతో కలిసి రాగిజావను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, అనిశ్రీ, పాల్గొన్నారు.

☛ పాఠశాలల్లోని విద్యార్థులందరూ విధిగా రాగి జావను తీసుకోవాలని పర్చూరు డిప్యూటీ డీఈఓ ఏ కిరణ్‌కుమార్ అన్నారు. పోలూరు శేషాచార్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ ఖాసిం వలి, గ్రామ సర్పంచ్ మాబూ హుస్సేన్, పాఠశాల హెచ్‌ఎం అల్లూరు శివకోటేశ్వరరావు, జాగర్లమూడి హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సీఆర్పీ మస్తాన్‌వలి, విద్యాకమిటీ చైర్మన్ కొండయ్య పాల్గొన్నారు. యనమదల ప్రాథమికోన్నత పాఠశాల డివిజనల్ అభివృద్ధి అధికారిణి సువార్త, ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి ఏ రాణి విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్‌కే బాజీ, మహిళా పోలీస్ కే కవిత పాల్గొన్నారు.

☛ ప్రభుత్వం విద్యార్థులకు రాగి జావను పౌష్టికాహారంగా అందించాలనుకోవడం గొప్ప విషయం అని చినగంజాం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ మూలగాని వారిపాలెం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన రాగి జావ పంపిణీ చేశారు. కడవకుదురు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ గొల్లమూరి శివపార్వతి, విద్యా కమిటీ చైర్మన్ జీవీ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, మున్నంవారి పాలెంలో సర్పంచ్ నల్లమోపు పద్మావతి, కమిటీ చైర్మన్ కుక్కల నాగరాజురెడ్డి విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు.

ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ..

వేటపాలెం: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యా, వైద్యరంగాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుటుంన్నారని జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వం పాఠశాల్లో జగనన్న గోరుముద్ద–రాగి జావ పంపిణీ కార్యాక్రమాన్ని కొత్తపేట జెడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, గుత్తి దేవకి నందన్‌రావు, హెచ్‌ఎం కర్ణ ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కఠారివారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కమిటీ చైర్మన్ వాయిల తిరుపతయ్య, హెచ్‌ఎం భవనం రాణి, అజయ్‌బాబు, ఎం షీలాదేవి, పి చంద్రారెడ్డి, రోహిణి, కె రవీంద్రబాబులు రాగి జావ పంపిణీ చేశారు.

రాగిజావ విద్యార్థులకు ఆరోగ్యదాయకం..

అద్దంకి/మేదరమెట్ల: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కొరిశపాడు జగ్జీవన్‌నగర్ నందు గల ఎంపీపీ స్కూల్‌లో కొరిశపాడు సర్పంచ్ విజయకుమార్ రాగిజావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మురళీ కృష్ణ మాట్లాడుతూ రాగిజావ తాగడం వలన విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఎదుగుదలకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

☛ అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాఘవరావు ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు పేరం సుధాకరరెడ్డి రాగిజావ పంపిణీ చేశారు.

☛ ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావను గ్రామ సర్పంచ్ బండారు సుమతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉహెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బండారు జఖరయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

☛ బల్లికురవ మండలం కొణిదెన యజ్ఞనారాయణ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీకి దాతలు 450 గ్లాసులు అందజేశారు. స్థల దాత మనుమరాలు అక్కరాజు అంజనీ దీప్తి, దంపతులు 200 గ్లాసులు సర్పంచ్ దంపతులు 250 గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో సర్పచ్ లేపాక్షి విష్ణు, హెచ్‌ఎం కెబీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

☛ మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీ నితిన్, ఎంఈవో వస్రాం నాయక్, హెచ్‌ఎం డీ డేవిడ్, స్థానిక నాయకులు పఠాన్ కాలేషావలి, గద్దం మస్తాన్‌వలి, బండి రామయ్య, మైలా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కృష్ణచైతన్య

జే.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు, పంగులూరు గ్రామాల్లో మంగళవారం శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, ఏపీ శాప్ నెట్‌చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొని శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బయట మార్కెట్ కంటే ప్రభుత్వ అధిక ధరలు ఇచ్చి, రైతుకు గిట్టుబాటు ధరలతో శనగలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఈ శనగల కొనుగోలు జరుగుంతుందని తెలిపారు. శనగలు ఈ–క్రాప్ అయిన ప్రతి రైతు శనగల కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకోవచ్చని చెప్పారు. జనగన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఎంతో లబ్ధిచేకూరిందన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, చందలూరు సొసైటీ అధ్యక్షులు వీరాంజినేయులు, పంగులూరు సొసైటీ అధ్యక్షుడు రంగారావు, గ్రామ స్వంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే జైలుకే



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్సై జనార్దన్

చీరాల టౌన్: మద్యాన్ని అక్రమంగా నిల్వ చేసి అమ్మకాలు చేస్తే వారిని చట్ట ప్రకారం శిక్షలు విధిస్తామని రూరల్ ఎస్సై పి.జనార్దన్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం రామాలయం వద్ద బాలచంద్రరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని 50 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి మద్యాన్ని తీసుకువచ్చి అక్రమంగా అమ్మకాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. నిందితుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. దాడుల్లో కానిస్టేబుళ్లు భాస్కర్, సిబ్బంది ఉన్నారు.

అద్దంకి రూరల్: సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలో అంగలకుర్తి మేరిబాబు నుంచి 12 తెలంగాణ మద్యం బాటిళ్లు స్వాధీన చేసుకున్నట్లు ఎస్సై పీ నాగశివారెడ్డి తెలిపారు. నిందుతుడిని అరెస్టు చేశామని ఆయన చెప్పారు.

దేవస్థాన అభివృద్ధే ధ్యేయంగా పనిచేశాం

అద్దంకి రూరల్: జిల్లాలో ప్రముఖ దేవస్థానమైన మండలంలోని శింగరకొండ దేవస్థాన అభివృద్ధే ధ్యేయంగా పనిచేసామని దేవస్థాన ట్రస్ట్ బోర్డుచైర్మన్ కోట శ్రీనివాసకుమార్ అన్నారు. నేటితో దేవస్థాన పాలక మండలి కాలపరిమితి ముగియటంతో శింగరకొండలోని చైర్మన్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన నూతన పాలక మండలి ఏర్పడినప్పటినుంచి మూడు సార్లు తిరునాళ్లను ఘనంగా నిర్వహించామన్నారు. రెండుసార్లు తిరునాళ్లకు స్వంత నిధులతో విద్యుత్ ప్రభలు కట్టించామన్నారు. సుమారు రూ. 3 కోట్ల నిర్మాణ వ్యయంతో రాతిముఖ మండప నిర్మాణానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 18 లక్షల నిధులతో స్వామి వారికి 63 బంగారు తమలపాకులు, దేవస్థాన ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మాడవీధుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేదలకు అండ



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ

చీరాల: పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేదల ఆరోగ్యానికి అండగా నిలిచిందని కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్ అన్నారు. మంగళవారం కామాక్షి హాస్పిటల్ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఉచితంగా హెర్నియా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి హాజరైన 57 మందికి ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ముఖేష్‌రెడ్డి, తులసీరామ్, ఆరోగ్యమిత్ర అనీల్, బోయేజ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అద్దంకి రూరల్: అసెంబ్లీలో సోమవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై దాడికి పాల్పడ్డ టీడీపీ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అద్దంకి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు కోరారు. మంగళవారం ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తూ స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, డీసీఎంఎస్ డైరక్టర్ సోని, కిషోర్, విజయ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, బన్ను, జ్యోతి రమేష్, రవికుమార్, ఇస్తర్ల వెంకటరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైతు అధ్యక్షుడికి సన్మానం




పేరయ్యను సత్కరిస్తున్న ఎంపీడీవో

బల్లికురవ: మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, సంతమాగులూరు ఏఎంసీ వైస్ చైర్మన్‌గా పనిచేస్తున్న చింతల పేరయ్యను బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడిగా ఎంపిక చెయ్యడం అభినందనీయమని ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో పేరయ్యకు అభినందనలు తెలియజేసి దుశ్శాలువాలతో సత్కరించారు, మండల అభివృద్ధికి నాలుగేళ్లుగా పేరయ్య అందిస్తున్న సేవలను ఈవోఆర్డీ జీ. సీతా మహాలక్ష్మి, సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు కొనియాడారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు మోగిన నగారా

చీరాల రూరల్: చీరాల బార్ అసోసియేషన్‌కు న్యాయవాదులు ఎన్నికల నగారా మోగించారు. ఈనెల 27న ఎన్నికలు నిర్వహించేందుకు న్యాయవాదులు సమాయత్తమవుతున్నారు. ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులుగా కరేటి రవికుమార్ రెడ్డి, బోయిన రమేష్‌బాబులను నియమించారు. ఈనెల 27న జరిగే ఎన్నికలకు సోమవారం న్యాయవాదులు నామినేషన్లు వేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష స్థానానికి ముగ్గురు న్యాయవాదులు పోటీలో నిలిచారు. మిక్కిలి పుల్లయ్య, శ్రీకాంత్ ఠాకూర్, గౌరవ రమేష్‌బాబులు నామినేషన్లు వేయగా, ఉపాధ్యక్ష స్థానానికి విజయలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ సెక్రటరీ స్థానానికి మోపూరి తారక రామారావు, కటకం చంద్రశేఖరరావు నామినేషన్లు వేశారు. జాయింట్ సెక్రటరిగా పరిశబోయిన తులసీరామ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరిగా మేరుగ రవి కుమార్, లైబ్రరీ సెక్రటరిగా షేక్ సిరాజ్, మహిళా న్యాయవాదుల ప్రతినిధిగా ఎ. మణినాగ శయన నామినేషన్లు వేశారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలను మంగళవారం ఎన్నికల అధికారులు స్క్రూటిని చేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ. 23వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగునుంది. 24వ తేదీన అభ్యర్థుల ఫైనల్ లిస్టుతో డిస్ప్లే చేసి 27న ఉదయం 11 గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం 4 గంటలకు వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదే రోజు సాయంత్రం 4:30 గంటలకు ఓట్లు లెక్కింపు నిర్వహించి ఎన్నికలలో విజేతలుగా నిలిచిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు.

విద్యార్థుల ఉగాది సంబరాలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

కారంచేడు: ఉగాది సంబరాలను ఆదిపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ముందుగానే జరుపుకున్నారు. బుధవారం ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం విద్యార్థులు కలసికట్టుగా ఉగాది పచ్చడి చేసి స్నేహితులకు, ఉపాధ్యాయులకు రుచి చూపించారు. ప్రాంగణంలో విద్యార్థులు వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గురువులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.





